జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



PRGI NO TGTEL/26/A2948

జ్యోతి
# శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్ ॥సంపుటి:1 ॥ సంచిక: 8 ॥ ఆదివారం ॥ 7-6-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-





## రూ.2,284 కోట్లతో..
# కోహెడ మార్కెట్
### అంతర్జాతీయ పండ్ల మార్కెట్ శంకుస్థాపన

**240 ఎకరాల్లో సకల వసతులతో సముదాయం**

**దళారుల బెడద లేకుండా రైతులకు గిట్టుబాటు ధర**

**నాడు టెంట్లు కూలిన చోటే నేడు నిర్మాణానికి పునాది**

**గత వైభవం తీసుకువస్తామని రేవంత్ రెడ్డి ప్రకటన**



వ్యవసాయ ఖిల్లాగా ఒకప్పు డు పాలు కూరగాయలతో కళకళలాడిన రంగారెడ్డి జిల్లాకు మళ్లీ ఆ గత వైభవం తీసుకువస్తామని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని కోహెడలో 240 ఎకరాల్లో 2400 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అంతర్జాతీయ పండ్ల మార్కెట్ కు ఆయన లాంఛనంగా శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.



# టీమిండియా పిలుపు!
## వండర్ వైభవ్ వచ్చేశాడు..!

**సచిన్ రికార్డును బద్దలు కొట్టనున్న చిన్నోడు!**

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లతో పాటు ఆసియా గేమ్స్‌కు ఎంపికై సంచలనం**

అనుకున్నదే జరిగింది. క్రికెట్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చేశాడు. కేవలం 15 ఏళ్ల ప్రాయంలోనే అసాధారణమైన ప్రతిభతో దూసుకొస్తూ, ఏకంగా సీనియర్ జాతీయ జట్టులో స్థానం సంపాదించుకుని అందరి దృష్టినీ ఆకర్షించాడు.



# చంద్రబాబు కాఫీకబుర్లు

**కార్యకర్తలను సమర్థవంతమైన నాయకులుగా మలిచేందుకే శిక్షణ**

**టీడీపీ కేంద్ర కార్యాలయంలో కాఫీకబుర్లు**

**కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు**

తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్కడ శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇంచార్జ్‌లతో 'కాఫీ కబుర్లు' సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను సమర్థవంతమైన నాయకులుగా మలిచేందుకే ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేయాలని, నాయకులుగా ఎదగాలనే గట్టి సంకల్పం తీసుకోవాలని సూచించారు.

మంగళగిరి, జూన్ 06: దృఢమైన సంకల్పంతో పని చేస్తే, అది నెరవేరడా నికి కావాల్సిన ఎకో సిస్టం ఆటోమేటిగ్గా ఏర్పడుతుందన్నారు. మంచి ఆలోచన లు చేసే వాళ్ల చుట్టూ మంచి వాళ్లే తోడవు తారని, చెడు ఆలోచనలు చేసే వాళ్ల చు ట్టూ గొడ్డలి బ్యాచ్ జమవుతుందని వ్యా ఖ్యానించారు. కార్యకర్తలందరూ తప్పని సరిగా 'ది సీక్రెట్' (The Secret) అనే పుస్తకాన్ని చదవాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు. తరువాయి 2 వ పేజీలో...




# ఢిల్లీలో కాక్రోచ్‌ల హోరు

**నీట్, సీబీఎస్ఈ అవకతవకలపై జంతర్‌మంతర్ వద్ద యువత ఆగ్రహం!**

**'మేక్ ఇన్ ఇండియా అడిగితే... లీక్ ఇన్ ఇండియా ఇచ్చారు' అంటూ నినాదాలు**

**బోస్టన్ నుంచి వచ్చిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే**

**అరెస్ట్ చేస్తే 42 రోజుల నిరాహార దీక్షకు దిగుతానన్న సోనమ్ వాంగ్‌చుక్!**

దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వేదికగా యువత, విద్యార్థి లో కం కదం తొక్కింది. జాతీయ స్థాయిలో తీవ్ర సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహా రం, అలాగే సీబీఎస్ఈ ఓఎస్ఎం వ్యవస్థలో చోటుచేసుకున్న అవకతవకలకు నిరసనగా కాక్రోచ్ జనతా పార్టీ శనివారం భారీ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఆందోళనలతో జంతర్‌మంతర్ పరిసర ప్రాంతాలు యువత నినాదాలతో హోరెత్తాయి.

న్యూఢిల్లీ, జూన్ 06: జూన్ 6న జంతర్‌మం తర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలపాలని కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కొన్ని రోజుల క్రితమే సామాజిక మాధ్య మాల ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పాల్గొనేందుకు ఆయన అమెరికాలోని బోస్టన్ నగరం నుండి నేరుగా ఢిల్లీకి చేరుకు న్నారు. నిరసన వేదిక వద్ద ఆయన భారత రా జ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని చేత్తో పట్టుకుని కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. దేశవ్యాప్తంగా తరలివచ్చిన తరువాయి 2 వ పేజీలో...

## కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికి
# అగ్రతాంబూలం

**టీడీపీ రాజ్యసభ అభ్యర్థులుగా భాష్యం రామకృష్ణ, సానా సతీశ్, చింతకాయల విజయ్**

**సోమవారం నామినేషన్లు దాఖలు చేయనున్న అభ్యర్థులు**





ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు తెలుగుదేశం పార్టీ ముగ్గురు అభ్యర్థుల పేర్లను అధికారికంగా ఖరారు చేసింది. ప్రముఖ విద్యావేత్త భాష్యం రామకృష్ణ, పారిశ్రామికవేత్త సానా సతీశ్, ఐటీడీపీ విభాగాన్ని బలోపేతం చేసిన యువ నేత చింతకాయల విజయ్‌లను అభ్యర్థులుగా ఎంపిక చేస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారిక ప్రకటన విడుదల చేశారు.

అమరావతి, జూన్ 06: ఈ అభ్యర్థుల ఎంపిక లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సామా జిక సమతుల్యత, ప్రాంతాల వారీగా బ్యాలెన్స్ చేయడంపై సుదీర్ఘ కసర త్తు చేశారు. రాష్ట్రంలో ఖాళీ అవు తున్న మొత్తం నాలుగు స్థానాలకుగా నూ పొత్తులో భాగంగా టీడీపీ మూడు స్థానాల్లో పోటీ చేస్తుండగా, మిగిలిన ఒక -2 వ పేజీలో...

# మహిళా రిజర్వేషన్ల పేరుతో మోదీ జిమ్మిక్కులు

**రాష్ట్రం పెట్టుబడులు ఉద్దేశపూర్వకంగా గుజరాత్‌కు తరలింపు**

**అభివృద్ధి పాఠాల అధ్యయనం కోసం త్వరలో చైనా పర్యటన**

**బెంగళూరు ది హిందూ హడిల్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి**

**సీట్ల పెంపుతో బిల్లుకు ముడిపెట్టడం దక్షిణాదికి అన్యాయమే**

పెట్టుబడుల సాధనలో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర పక్షపాత వైఖరి ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజ మెత్తారు. బెంగళూరులో శనివారం జరిగిన ది హిందూ హడిల్ సదస్సులో ప్రజల చేత, ప్రజల కొరకు: తెలంగాణలో సుపరిపాలన అనే అంశంపై ఆయన మాట్లాడారు. ది హిందూ డైరెక్టర్ ఎన్.రామ్‌తో జరిగిన ముఖాముఖిలో సీఎం తన రాజకీయ ప్రస్థానం నుంచి ప్రభుత్వ భవిష్యత్ లక్ష్యాల వరకు అనేక విషయాలను పంచుకున్నారు.



బెంగళూరు, జూన్ 06: దేశానికి అత్యధిక ఆదాయం అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని, తెలంగాణకు పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటూ నేరుగా గుజరాత్‌కు తరలిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అమలు విషయంలో ప్రధాని మోదీ రాజకీయ జిమ్మిక్కులు చేస్తున్నారని సీఎం విమర్శించారు. మహిళా బిల్లును లోక్ సభ సీట్ల పెంపుతో ముడిపెట్టడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీట్ల పెంపు జరిగితే కేరళలో 20 నుంచి 30కి, యూపీలో 80 నుంచి 120కి సీట్లు పెరుగుతాయని, దీనివల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యా యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో రాష్ట్రపతి, ప్రధాని, హోంమంత్రి అంతా ఉత్తరాది వారేనని.. -2 వ పేజీలో...

# నేటి రాశి ఫలాలు

**మేషం :** ముఖ్యమైన పనులను ప్రారంభించేందుకు అనుకూల సమయం. ప్రారంభించిన కార్యక్రమాల్లో సానుకూల ఫలితాలు లభిస్తాయి. ధర్మనిష్ఠ మీకు గౌరవాన్ని తెస్తుంది. స్థిరమైన ఆలోచనలతో ముందుకు సాగితే సత్ఫలితాలు సాధ్యం అవుతాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం శుభప్రదం.

**వృషభం :** అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. స్థిరమైన నిర్ణయాలతో మంచి ఫలితాలు సాధిస్తారు. బంధువులతో ఆనందంగా గడుపుతారు. నూతన వస్తు లాభం, ప్రయాణ సౌఖ్యం కలదు. శ్రీఆంజనేయస్వామి స్తోత్ర పారాయణం మేలు చేస్తుంది.

**మిథునం :** విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపార రంగాల్లో శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. అస్థిర నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. విష్ణు సహస్రనామ పఠనం శ్రేయస్కరం.

**కర్కాటకం :** మిశ్రమ వాతావరణం ఉంటుంది. వృత్తి, ఉద్యోగ రంగాల్లో జాగ్రత్త అవసరం. అధికారులతో ఆచితూచి వ్యవహరించాలి. శాంతంగా ముందుకు సాగితే మేలు జరుగుతుంది. విరోధులను తక్కువగా అంచనా వేయవద్దు. నవగ్రహ ఆరాధన శుభప్రదం.

**సింహం :** వృత్తి, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో అనుకూల ఫలితాలు ఉన్నాయి. తెలివితేటలతో కీలక పనులను పూర్తిచేయగలుగుతారు. చిత్తసౌఖ్యం కలుగుతుంది. మీ మనోధైర్యమే మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. ప్రసన్న ఆంజనేయస్వామి స్తోత్ర పారాయణం శుభప్రదం.

**కన్య :** మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. ప్రారంభించిన పనుల్లో అధిక శ్రమ అవసరం అవుతుంది. మనోబలం తగ్గకుండా చూసుకోవాలి. అవసరమైన సమయానికి డబ్బు అందుతుంది. శ్రీహరి ఆరాధన శుభఫలితాలను ఇస్తుంది.

**తుల :** ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధువుల సహకారం లభిస్తుంది. ఒక శుభవార్త మనోధైర్యాన్ని పెంచుతుంది. సమాజంలో పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి. ఎలాంటి పరిస్థితుల్లోనూ దైవారాధన మానరాదు.

**వృశ్చికం :** బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. కుటుంబ సభ్యుల సలహాలు అనుకూలిస్తాయి. స్థిరమైన ఆలోచనలు మేలు చేస్తాయి. గణపతి అష్టోత్తర శతనామ పఠనం శుభప్రదం.

**ధనుస్సు :** మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. అధికారుల నుంచి సహకారం ఉంటుంది. ఆర్థిక సంబంధ విషయాల్లో లాభ సూచనలు ఉన్నాయి. గణపతి అష్టోత్తర పఠనం శుభఫలితాలను ఇస్తుంది.

**మకరం :** తోటివారి సహకారంతో ముఖ్యమైన పనిని విజయ వంతంగా పూర్తి చేస్తారు. కొన్ని సంఘటనలు ఉత్సాహాన్ని కలిగిస్తాయి. ఒక శుభవార్త మీ ఇంట ఆనందాన్ని నింపు తుంది. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన శుభప్రదం.

**కుంభం :** ఉద్దైవబలంతో ముఖ్యమైన సమస్య పరిష్కారం అవుతుంది. ఆత్మీయులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపార రంగంలో అనుకూల ఫలితాలు ఉంటాయి. చిత్తసౌఖ్యం కలుగుతుంది. ఇష్టదైవ స్తుతి శుభప్రదం.

**మీనం :** దైవబలం బాగుంది. ధర్మబద్ధంగా కృషి చేస్తే లక్ష్యం నెరవేరుతుంది. సమష్టి కృషి విజయాన్ని అందిస్తుంది. కుటుంబ సభ్యుల సహకారం ఉంటుంది. ఇష్టదైవ శ్లోకాలు చదవడం ద్వారా మీలో ధైర్యం పెరుగుతుంది.





# ..అండగా నిలిచిన వారికి అగ్రతాంబూలం

మొదటి పేజీ తరువాయి

స్థానాన్ని జనసేనకు కేటాయించింది. జనసేన తరఫున ఇప్పటికే లింగమనేని రమేష్ నామినేషన్ దాఖలు చేయగా, తెదేపాకు చెందిన ముగ్గురు అభ్యర్థులు సోమవారం నామినేషన్లు వేయనున్నారు.

### భాష్యం రామకృష్ణ

విద్యా రంగంలో గుర్తింపు పొంది, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి ఆర్థికంగా, అన్ని విధాలా అండగా నిలిచిన భాష్యం రామకృష్ణకు 2024 ఎన్నికల్లో గుంటూరు ఎంపీ టికెట్ దక్కకపోవడంతో ఈసారి సముచిత స్థానం కల్పించారు.

### సానా సతీష్

అలాగే, ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ, కాపు సామాజిక సమీకరణాల్లో ప్రాధాన్యత ఉన్న పారిశ్రామికవేత్త సానా సతీశ్‌కు చంద్రబాబు మరోసారి అవకాశం ఇచ్చారు. గతంలో వైసీపీ నుంచి వచ్చిన మోపీదేవి వెంకటరమణ రాజీనామా చేసిన స్థానంలో తక్కువ కాలం పదవిలో ఉన్నందున సానా సతీష్ కు తిరగి అవకాశం ఇచ్చినట్టు తెలుస్తోంది.

### చింతకాయల విజయ్

ఇక ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు, ఐటీడీపీ విభాగం బాధ్యుడు చింతకాయల విజయ్‌కు సీటు కేటాయించడం ద్వారా పార్టీ నమ్మకస్థులకు, యువ నాయకత్వానికి సరైన గుర్తింపు ఇచ్చారనే చర్చ సాగుతోంది. గత వైకాపా ప్రభుత్వంలో అయ్యన్న కుటుంబాన్ని ఎన్ని ఇబ్బందులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కోవడంతో పాటు, వైకాపా సోషల్ మీడియాకు ధీటుగా ఐటీడీపీ విభాగాన్ని నడిపించినందుకు విజయ్‌కు ఈ గుర్తింపు దక్కింది. మొత్తంగా బీసీ, కాపు సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ, కష్టకాలంలో నిలబడిన కేడర్‌కు భరోసానిచ్చేలా చంద్రబాబు చేసిన ఎంపికలపై తెదేపా శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రస్తుతం టీడీపీ నేతృత్వంలోని కూటమికి భారీ మెజారిటీ ఉంది. దీంతో రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ ప్రకటించిన ముగ్గురు అభ్యర్థుల విజయం దాదాపు ఏకగ్రీవంగా ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రతిపక్షం సంఖ్యాబలం పరంగా పోటీ ఇవ్వలేని పరిస్థితి ఉండటంతో ఎన్నికల ప్రక్రియ కేవలం లాంఛనప్రాయంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### రాజకీయంగా ప్రాధాన్యత

రాజ్యసభ ఎన్నికలు ప్రత్యక్ష ప్రజా ఎన్నికలు కాకపోయినా, పార్టీల రాజకీయ ప్రాధాన్యతను ప్రతిబింబించే ప్రక్రియగా భావిస్తారు. పార్లమెంట్ ఎగువసభలో పార్టీ బలాన్ని పెంచుకోవడంతో పాటు, ఢిల్లీ స్థాయిలో రాష్ట్ర ప్రయోజనాలను సమర్థంగా వినిపించగల నాయకులను పంపించడం కూడా కీలకంగా మారుతుంది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపిక చేసిన అభ్యర్థులు పార్టీ తరఫున జాతీయ స్థాయిలో సమర్థంగా పనిచేయగలరనే నమ్మకంతో అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.



# చంద్రబాబు కాఫీకబుర్లు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రజలతో మంచిగా ఉంటూ, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, సం క్షేమం-అభివృద్ధిని సమపాళ్లలో అంది స్తున్నామని.. ప్రభుత్వం నిరంతరం ఆత్మ విమర్శ చేసుకుంటోంది కాబట్టే ఇకపై పార్టీకి ఓటమి అనేది రాదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ పదవులు మొదలుకుని టిక్కెట్ల కేటాయింపుల వరకు నిరంతరం క్షేత్రస్థాయి సర్వేలు చేయిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకే తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్ర శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లను, తేడాగా ఉన్నవాళ్లను నిస్సంకోచంగా వదిలించుకుంటానని తేల్చి చెప్పారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏవైతే హామీలు ఇచ్చారో, వాటన్నింటినీ ప్రభుత్వం నెరవేరుస్తోందని.. ఈ మంచిని మళ్లీ గడప గడపకూ వెళ్లి ప్రజలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు మంగళగిరిలో టీడీపీ గెలిచి చాలా కాలమైందని, 2019లో లోకేష్ ఓడిపోయినప్పటికీ పట్టుపట్టి పని చేయడం వల్లే 2024 ఎన్నికల్లో అద్భుత విజయం సాధ్యమైందని చంద్రబాబు గుర్తుచేశారు. గెలిచిన తర్వాత కూడా లోకేష్ నియోజకవర్గంలో చక్కగా పని చేస్తుండటంతో ఇప్పుడు మంగళగిరి టీడీపీకి కంచుకోటగా మారిందన్నారు. క్షేత్రస్థాయిలో యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని, నాతో పాటు అలుపెరగకుండా పోరాడే బాధ్యత శ్రేణులదని పేర్కొన్నారు. ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు సాధించాలని, కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కూటమి పొత్తులపై మాట్లాడుతూ.. ఓట్లు చీలకూడదనే ఉద్దేశంతోనే పవన్ కల్యాణ్ గారు టీడీపీతో కలిశారని, కూటమిగా వెళ్లాం కాబట్టే గత ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించామని వివరించారు. భవిష్యత్తులోనూ కూటమితోనే వెళ్తామని, దానికి అనుగుణంగానే క్షేత్రస్థాయిలో వ్యవహరించాలన్నారు.

# మళ్లీ హీటెక్కిన పశ్చిమాసియా

## కువైట్, బహ్రెయిన్లలో హై అలర్ట్!

గోరుఖ్, ఖేష్మ్ ద్వీపాల్లోని రాడార్లపై బాంబుల వర్షం

గ్లోబల్ డెస్క్, జూన్ 06: అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ దేశాల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న ఘర్షణలు మరోసారి తీవ్రరూపం దాల్చాయి. అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో ఇరాన్ డ్రోన్‌లను ప్రయోగించడం తో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అమెరికా.. ఆ దేశానికి చెందిన తీరప్రాంత నిఘా రాడార్ కేంద్రాలే లక్ష్యంగా భీకర ఎదురుదాడులకు దిగింది. హర్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ నౌకల రవాణాకు ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లు తీవ్ర ముప్పుగా మారాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. పరిస్థితి చేయిదాటక ముందే తాము తక్షణమే స్పందించి, టెహ్రాన్‌కు చెందిన నాలుగు డ్రోన్‌లను గాల్లోనే విజయవంతంగా కూల్చివేసినట్లు వెల్లడించింది. డ్రోన్లను కూల్చివేసిన అనంతరం అమెరికా బలగాలు మరింత ఉధృతంగా స్పందించాయి. ఇరాన్ పరిధిలోని గోరుఖ్, ఖేష్మ్ ద్వీపాల్లో ఉన్న తీరప్రాంత నిఘా రాడార్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపాయి. భవిష్యత్తులో ఇరాన్ నుంచి మరిన్ని దాడులు జరగకుండా రక్షించుకోవడానికే ఈ ఆత్మరక్షణ చర్యలు చేపట్టినట్లు సెంటకామ్ స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో ఈ ఉద్రిక్తతలను ముగించేం దుకు ఇరుదేశాల మధ్య తెరవెనుక దౌత్యపర మైన చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో దాడులు, ప్రతిదాడులు మాత్రం ఆగకపోవడం గమనార్హం.



# ఢిల్లీలో కాక్రోచ్‌ల హోరు

మొదటి పేజీ తరువాయి

వేలాదిమంది యువతీ యువకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. మేము ప్రభుత్వం నుండి 'మేక్ ఇన్ ఇండియా' ఆశిస్తే.. మీరు మాకు 'లీక్ ఇన్ ఇండియా' ఇచ్చారు అంటూ ప్లకార్డులతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ తన పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ ఉద్యమంలో తాను కూడా భాగస్వామినవుతానని ఆయన ఇప్పటికే వెల్లడించారు. అంతేకాకుండా, నిరసనల నేపథ్యంలో పోలీసులు గనుక అభిజీత్‌ను కానీ, లేదా మరే ఇతర సీజేపీ సభ్యులను కానీ అరెస్టు చేస్తే.. తాను ఏకంగా 42 రోజుల పాటు నిరాహార దీక్ష చేపడతానని వాంగ్‌చుక్ ప్రభుత్వాన్ని హెచ్చరించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### ఢిల్లీ, మహారాష్ట్రల్లో భారీ భద్రత

ఈ నిరసన కార్యక్రమానికి ఢిల్లీ పోలీసులు ముందస్తు అనుమతి మంజూరు చేశారు. అయితే ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటుచేసుకోకుండా ఉండేందుకు జంతర్‌మంతర్ వేదిక వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ముందస్తు రక్షణ చర్యల్లో భాగంగా, మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌లో ఉన్న అభిజీత్ దీప్కే నివాసం వద్ద కూడా స్థానిక పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

# శ్వేత సంపాదకీయం

**గురువారం 4-6-2026**

## ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట ఏదీ ?

ఆర్థిక కుంభకోణాలు, మోసాలను పసిగట్టలేక పోతున్నారు. దేశంలో ఎవరు ఎలా దోచేస్తున్నారో గుర్తించడం లేదు. అధికారంలో ఉన్నవారిది ఒక ర కమైన దోపిడీ, ఆర్థికంగా ఉన్నవారిది మరో రకమైన దోపిడీ అన్నట్లుగా కాలం నడుస్తోంది. అధికారంలో ఉండి ఆర్థిక మోసాలకు పాల్పడ్డ వారిని ఏమీ చేయడం లేదు. వారు అక్రమాలకు పాల్పడ్డట్లు రుజువులున్నా బోను ఎక్కించడం లేదు. తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా చేస్తున్న పనులపై నిఘా లేకుండా పోయింది. అజమాయిషీ లేదు. విచారణలు లేవు. తెలంగాణలో కాళేశ్వరం కథ కంచికి చేరింది. లక్షకోట్లు పెట్టి ఓ ప్రాజెక్ట్ కడితే అందులో అవతవకలు, ఆర్థిక మోసాలు జరిగాయన్న వారే దానిపై విచారణ జరిపించడం లేదు. ఇ- కార్ రేసులో నేరుగా విదేశీ సంస్థకు డబ్బులు చెల్లించినా కిమ్మనడం లేదు. ఎపిలో రుషికొండపై జగన్ ప్యాలెస్‌లు కట్టుకుంటే చర్యలు లేవు. మద్యం కుంభకోణానికి పాల్పడితే దిక్కులేదు. భూకుంభకోణ్యాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే దేశంలో అనేక ఆర్థిక మోసాలు జరిగాయి. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ వంటివారు దేశం బయటనే ఉన్నారు. వారిపై ఎలాంటి చర్యలు లేవు. దేశంలో కొందరు బ్యాంకులకు ఎగనామం వేస్తున్నా పట్టింపు లేదు. ఇవన్నీ కూడా ఇతరకుల ఆదర్శంగా నిలుస్తున్నాయని భావించాలి. తాజాగా రాజేష్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ (ఆర్ఇఎల్) భారీ ఆర్థిక అరాచకం దేశంలోనే కాదు అంతర్జాతీయ కార్పొరేట్ రంగాన్ని షేక్ చేస్తోంది. ఇలాంటి వారు మోసం చేస్తున్నా..గుర్తించలేక పోయారు. ఎల్ఐసి లాంటి సంస్థ ఇందులో పెట్టుబడులు పెట్టి ఇప్పుడు భారీగా నష్టపోయింది. ఆర్థిక మోసాలను ఎంత చాకచక్యంగా చక్కబెట్టవచ్చో 'లక్కీ భాస్కర్' మూవీలో చూపించారు. 1980లనాటి షేర్ల స్కామ్ కింగ్ పిన్ బిగ్‌బుల్ హర్షద్ మెహతా షేర్ మార్కెట్‌ను ఎలా మోసం చేశడో గుర్తుండే ఉంటుంది. వ్యవస్థలోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొంటున్న పలువురు భారీ అక్రమాలకు బరితెగిస్తున్నారు.

వారి చేతుల్లో ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారు. సహారా ఇండియా, అగ్రిగోల్డ్, లీఫిన్ ఇండియా లాంటి సంస్థలు కూడా ఎంతగా మోసం చేశాయో చూసాం. ఇటీవల నల్లగొండ, కర్నూలు జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మోసం బయటపడింది. అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం లేదు. చిట్టీల పేరుతో గ్రామాలు మొదలు పట్టణ్యాల వరకు కోట్లల్లో మోసలు చేస్తూనే ఉన్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ప్రముఖ బంగారం, ఆభరణాల దిగ్గజం ఆర్ఇఎల్ తన వాస్తవ ఆదాయాన్ని రూ.15.15 లక్షల కోట్లు అధికంగా చూపించి, తన షేర్ వాల్యూను భారీగా పెంచుకొని, మదుపరులను, అలాగే ప్రభుత్వ వ్యవస్థలను మోసగించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని సెక్యూర్టీస్ అండ్ ఎక్సేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా సెబి విచారిస్తే తప్ప వెలుగులోకి రాలేదు. ఆర్ఇఎల్ స్కాం దేశ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా చెబుతున్నారు. ఇలాంటి స్కామే 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సత్యం కంపెనీలో జరిగింది. రూ.7,800 కోట్ల మేర కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌లో తేడా వచ్చింది. ఎక్కువ ఆదాయం చూపించి సత్యం కంపెనీ షేర్ విలువను పెంచుకుందని ఆరోపణలొచ్చాయి. ఈ కేసులో సత్యం కంపెనీ అధినేత రామలింగరాజుకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ అదానీ కంపెనీ ఆర్థిక మోసాలను ఆధారాలతో సహా 2003 జనవరిలో బయటపెట్టడం పెను సంచలనం అయింది. ఆదానీ గ్రూపు తమ షేర్ విలువను పెంచుకునేందుకు గ్రూపు ఆదాయాన్ని అధికంగా చూపించడంతోపాటు పలు ఆర్థిక అవకతవకలకు పాల్పడిందన్నది ప్రధాన అభియోగం. దాంతో అదానీ ఆర్థిక సామ్రాజ్యం రూ.లక్షల కోట్ల మేర పతనమైంది. తూతూ మంత్రంగా సెబి దర్యాప్తు సాగింది. చివరికి అదానీ గ్రూపుపై 'హిండెన్‌బర్గ్'వి ఆధారాల్లేని ఆరోపణలుగా కొట్టిపారేసింది. ఉదారవాద ఆర్థిక విధానాలే ఆర్థిక స్కాంలకు మూలం. ఓ సామాన్యుడు సెబీకి లేఖ రాయడం, అది విచరణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్ఇఎల్ కంపెనీ ప్రమోటర్, ప్రస్తుత ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన రాజేష్ మెహతాను సెక్యూర్టీస్ మార్కెట్ నుంచి తాత్కాలికంగా నిషేధించింది. ఆర్ఇఎల్ అక్రమాలను కేంద్ర ప్రభుత్వ సంస్థలుకానీ, నిఘా విభాగాలు కానీ గుర్తించలేకపోవడం వ్యవస్థీకృతంగా ఉన్న జాడ్యంగా చూడాలి. ఒక సాధారణ ఇన్వెస్టర్ 2025లో ఇ-మెయిల్‌లో చేసిన ఫిర్యాదుతో తీగ లాగితే డొంక కదిలింది. సెబి రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టినా, కంపెనికి సంబంధించిన ఆడిట్ రిపోర్టులను చూపించమని పలు మార్లు నోటీసులిచ్చినా ఆర్ఇఎల్ యాజమాన్యం సహకరించలేదు. అందుకే సెబి ఆ సంస్థ స్కాంపై నివేదిక వెల్లడించాల్సి వచ్చింది.

రార్పొరేట్ స్కాంలన్నింటిలో దండలో దారంలో కనిపించేది విదేశాల్లో ఆ సంస్థలు ఏర్పాటు చేసే అనుబంధ షెల్, సూట్‌కేస్ కంపెనీలు, వాటి ద్వారా ఈ దేశంలో అక్రమాలు. ఆర్ఇఎల్ కూడా అదే చేసింది. సిట్జర్లాండ్ నుంచి కథ నడిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫయినరీ 'వాల్కంబీ'ని 2015లో కొనుగోలు చేసింది. సంస్థ ఆదాయాన్ని రూ.వందల కోట్లను వేలు లక్షల కోట్లుగా తప్పుడు పద్ధతుల్లో చూపించింది. సంస్థ సి.ఎం.డి. రాజేష్ మెహతా తన వ్యక్తిగత ఖాతాలకు సంస్థ నిధులను భారీగా నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారు. సంస్థలో కీలక స్థానాల్లో ఉన్న మరి కొంత మంది సైతం ఇదే పని చేశారు. ఈ కఠోర విషయాలను సెబినే వెల్లడించింది. కంపెనీ కార్పొరేట్ గవర్నెన్స్ లోపభూయిష్టంగా ఉందని ఇప్పుడు గుర్తించడం ప్రభుత్వ వ్యవస్థల పనితీరులో డొల్లతనానికి నిదర్శనం. ఇలాంటివి ఇంకా ఎన్ని జరుగుతున్నాయో తెలియదు. బయటపడితే తప్ప తెలుసుకోలేం. ప్రజలు అనేక విధాలుగా ఇప్పుడు మోసపోతున్నారు. ఈ క్రమంలో పకడ్బందీ చర్యలతో ఆర్థిక మోసాలకు కళ్లెం వేయాలి. కేవలం సైబర్ మోసాలే కాకుండా ఇలాంటి బడా మోసాలపైనా దృష్టి సారించాలి.



## రూ.2,284 కోట్లతో.. కోహెడ మార్కెట్



వ్యవసాయ ఖిల్లాగా ఒకప్పు డు పాలు కూరగాయలతో కళకళలాడిన రంగారెడ్డి జిల్లాకు మళ్లీ ఆ గత వైభవం తీసుకువస్తామని ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని కోహెడలో 240 ఎకరాల్లో 2400 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అంతర్జాతీయ పండ్ల మార్కెట్ కు ఆయన లాంఛనంగా శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.

### గత వైభవం తేవాలి


ఒకనాడు సూర్యుడు ఉదయించకముందే హైదరాబాద్ నగరానికి రంగారెడ్డి రైతులు పాలు ఆకుకూరలు పండ్లు తీసుకువచ్చేవారని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఔటర్ రింగురోడ్డు మరియు అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చిన తర్వాత భూముల ధరలు పెరిగి వ్యవసాయం కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నగర జనాభా కోటి ముప్పై లక్షలకు చేరిందని పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మళ్లీ మామిడి బత్తాయి కూరగాయలు పండించే దిశగా రైతులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉందన్నారు.

### అత్యాధునిక వసతులతో నిర్మాణం

గతంలో కొత్తపేట మార్కెట్ ను కోహెడకు తరలించినప్పుడు టెంట్లు కూలి రైతులు గాయపడ్డారని ఆ కష్టాలు చూసే ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మిస్తానని మాట ఇచ్చానని సీఎం తెలిపారు. పెళ్లికైనా పండుగకైనా అన్నీ ఒకేచోట దొరికేలా ఈ భారీ మార్కెట్ ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని మండిపడ్డ ఆయన కందుకూరు ప్రాంతంలో పండే టమాటాలకు మంచి గిట్టుబాటు దక్కేలా అక్కడే సాస్ కంపెనీ తీసుకువస్తామని ప్రకటించారు. మార్కెట్ కోసం చేస్తున్న మంచి ప్రయత్నాన్ని కొందరు అడ్డుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దళారుల బెడదకు చెక్

ప్రపంచ మార్కెట్ ను ఆకర్షించేలా నిర్మిస్తున్న ఈ సముదాయంతో దళారుల వ్యవస్థకు శాశ్వత చెక్ పడుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టులో కోల్డ్ స్టోరేజీ యూనిట్లు గ్రేడింగ్ ప్యాకింగ్ కేంద్రాలు ఎగుమతుల కోసం ప్రత్యేక లాజిస్టిక్స్ హబ్ మరియు డిజిటల్ వేలం కేంద్రాలను నిర్మించనున్నారు. ఈ మార్కెట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే పంట కోతల తర్వాత నష్టాలు తగ్గి దేశీయ మరియు అంతర్జాతీయ వ్యాపారాలకు అత్యంత అనుకూలంగా మారనుంది.




## మహిళా రిజర్వేషన్ల పేరుతో మోదీ జిమ్మిక్కులు

మొదటి పేజీ తరువాయి

ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య కేంద్రం అగాధం సృష్టిస్తోందని సీఎం మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీయే ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు ఆద్యురాలని గుర్తుచేశారు.

పెట్టుబడుల సాధనలో పొరుగు రాష్ట్రాలతో కాకుండా చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా లాంటి దేశాలతో తెలంగాణ పోటీ పడుతోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చైనాం1 తమ నినాదమని, అక్కడి బెస్ట్ ప్రాక్టీసెస్ అధ్యయనం కోసం తాను త్వరలో చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు వెల్లడించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చేందుకు రాష్ట్రాన్ని క్యూర్, , ప్యూర్, రేర్ అనే మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. క్యూర్ జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలను తప్పనిసరి చేశామని, 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తూ ఫార్చ్యూన్ 500 కంపెనీలను ఆహ్వానిస్తున్నామని వివరించారు. ల్యాండ్‌లాక్డ్ స్టేట్ అయిన తెలంగాణ అభివృద్ధి కోసం మచిలీపట్నం పోర్టును అనుసంధానిస్తూ 12 వరుసల రహదారి నిర్మాణంపై కేంద్రంతో, ఏపీ సీఎంతో చర్చిస్తున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వైట్ కాలర్ ఉద్యోగాలకే ముప్పు అని, బ్లూ కాలర్ జాబ్స్‌కు కాదని సీఎం స్పష్టం చేశారు. యువతకు నైపుణ్యాలు అందించేందుకు ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, రూ.2,400 కోట్లతో ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామన్నారు. కేవలం 15 నెలల కాలంలోనే 67,760 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే రికార్డు సృష్టించామని, త్వరలో 5 వేల పోలీసు ఉద్యోగాల నోటిఫికేషన్ ఇస్తామన్నారు. మరోవైపు వ్యవసాయ రంగంలో రూ.20,616 కోట్ల భారీ రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్నామని, ఫలితంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్సీఆర్బీ లెక్కల ప్రకారమే తెలంగాణలో ఇప్పుడు రైతు ఆత్మహత్యలు లేని జీరో సూసైడ్ రాష్ట్రంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.

### హైడ్రాతో చెరువుల రక్షణ

నగరంలోని చెరువుల పరిరక్షణకు, కబ్జాల తొలగింపునకు సీనియర్ ఐపీఎస్ అధికారి నేతృత్వంలో హైడ్రాను ఏర్పాటు చేశామని, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడానికి దేశంలోనే అత్యుత్తమమైన ఈగల్ ఫోర్స్ ను తీసుకువచ్చామని సీఎం తెలిపారు. కుల వివక్ష లేని సమాజం కోసం రాష్ట్రంలో కులగణన అత్యంత పారదర్శకంగా చేపట్టామని, సామాజిక సర్వే లేకుండా వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాలు ఎలా అందిస్తారని ప్రశ్నించారు. ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తాను.. 17 ఏళ్లు ప్రతిపక్షంలో ఉండి ప్రజాపోరాటాలు చేశానని, సామాన్యుల కష్టాలు తెలిసిన వ్యక్తినని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సోనియా గాంధీ నెరవేర్చినందుకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరి ఈ స్థాయికి చేరానని రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో సూర్యాపేట మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి గౌరవం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో సూర్యాపేట మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో విశేష గౌరవాన్ని దక్కించుకుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా ఎస్పీ నర సింహ, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మదితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రగతి, పారిశుధ్యం, ఓటరు నమోదు తదితర అంశాలపై ఆయన ప్రజలను ద్దేశించి మాట్లాడారు. సూర్యాపేటను ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా మార్చేందుకు వినూత్న ప్రయోగాలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పట్టణంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాల నుండి ఇటుకలను తయారు చేస్తూ, దీనిని నిరంతరం కొనసాగే ఒక స్థిరమైన వ్యవస్థగా మార్చడం శుభపరిణామమని కొనియాడారు. ప్రజల భాగస్వామ్యం, శానిటేషన్ (పారిశుధ్య) సిబ్బంది కష్టం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన అభినందించారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చట్టం అమల్లోకి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఈ నిబంధనల ప్రకారం తడి చెత్త మరియు పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, వీటితో పాటు శానిటరీ వేస్ట్ కూడా వేరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా విభజించాలనే రూల్స్ వచ్చాయి. ఈ నియమాలను పక్కాగా అమలు చేయడంలో సూర్యాపేట మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉందని, భవిష్యత్తులో పారిశుధ్య విభాగంలో మరిన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సాధిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. వార్డుల్లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చారు. పట్టణంలో ఇబ్బందిగా మారిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్యపై ఆయన తీవ్రంగా స్పందించారు. సంబంధిత ఏజెన్సీ అధికారులను పిలిపించి, పనులు త్వరగా పూర్తి చేయాలని, లేదంటే కఠిన చర్యలు ఉంటాయని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక" కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా చైతన్యం కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు అత్యంత ఆవశ్యకమైన విద్య, వైద్యం, శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను అధికారులు నేరుగా గ్రామాలు, మండలాలు,మున్సిపాలిటీల్లోని ప్రజల వద్దకే తీసుకెళ్తున్నారని చెప్పారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు యంత్రాంగం శ్రమిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందని, ప్రజలందరూ ఈ స్పెషల్ రివిజన్‌కు పూర్తి స్థాయిలో సహకరించి తమ పేర్లను నమోదు లేదా సవరణలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

**మహిళల భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు.. 'డయల్ 100'కు పిలిస్తే ఇంటికే పోలీస్: ఎస్పీ నరసింహ**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎక్కడైనా మహిళల రక్షణకు ఇబ్బందులు ఎదురైతే పోలీస్ శాఖ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. మహిళల వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వరుసగా నేరాలకు పాల్పడితే అలాంటి వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి ప్రత్యేక నిఘా ఉంచుతామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో నేరాల సంఖ్య పెరుగుతుండటమే కాకుండా, వాటి స్వరూపం కూడా మారుతోందని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మహిళలను ప్రత్యక్షంగానే కాకుండా, సోషల్ మీడియా వేదికగా పరోక్షంగా వేధింపులకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సైబర్ వేధింపుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనేక సందర్భాల్లో మహిళలు బయటకు వచ్చి చెప్పుకోలేని, పోలీస్ స్టేషన్లకు వెళ్లడానికి సంకోచించే పరిస్థితులు ఉంటాయని ఎస్పీ అన్నారు. ఇలాంటి వారి కోసం ప్రభుత్వం వినూత్న సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందని వెల్ల డించారు.. మహిళలు పోలీస్ స్టేష న్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా డయల్ 100 లేదా 112నంబర్లకు కాల్ చేయవచ్చన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులే నేరుగా బాధితుల వద్దకు వచ్చి, అక్కడిక క్కడే కేసు నమోదు చేసి బాధ్యుల పై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఒకవేళ పోలీసులు సకాలంలో స్పందించకపోతే, బాధితులు నేరుగా తన ఆఫీస్ కు వచ్చి కలవాలని సూచించారు. సకాలంలో స్పందించని సిబ్బందిపై కూడా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మహిళల రక్షణే ధ్యేయంగా సూర్యాపేట జిల్లాలో ప్రస్తుతం రెండు షీ టీమ్స్ మరియు ఒక భరోసా సెంటర్ నిరంతరం పనిచేస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ఎలాంటి అపోహలు లేకుండా, వివక్షకు లేదా వేధింపులకు గురైన మహిళలు భరోసా కేంద్రాన్ని ఆశ్రయించి ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ, నేరస్థులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇంట్లో అత్తమామలు లేదా భర్త చేతిలో గృహ హింసకు, ఇబ్బందులకు గురయ్యే మహిళలు సఖి సెంటర్లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా జిల్లాకు రెండు సఖి సెంటర్లను మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ షఫీ ఉల్లా, ఏసీపి ప్రసన్నకుమార్, తహసిల్దార్ కృష్ణయ్య, ఫ్లోర్ లీడర్ వేణుగోపాల్ రావు, వార్డ్ కౌన్సిలర్ షేక్ జహీర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి డాక్టర్ అమూల్య, మున్సిపల్ కిరణ్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# త్వరలో అందుబాటులోకి సనత్‌నగర్ టిమ్స్

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ**

హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో అత్యాధునిక వసతులతో నిర్మించిన టిమ్స్ (౧×మీూ) ఆసుపత్రిని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అంకితం చేయనున్నారు. ఈ క్రమంలో, ఆసుపత్రి ప్రారంభోత్సవ ఏర్పాట్లను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**ఆసుపత్రిలో సమగ్ర తనిఖీ**

మంత్రి రాజనర్సింహ ఆసుపత్రిలోని ఏ,బిమరియు సి బ్లాకులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన: ఔట్‌పేషెంట్ (OP) రిజిస్ట్రేషన్ ఏరియా, ఇన్‌పేషెంట్ వార్డులు, ఎమర్జెన్సీ విభాగం, ఐసీయూలు మరియు ఆపరేషన్ థియేటర్లను సందర్శించారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డయాగ్నోస్టిక్స్, ల్యాబొరేటరీలు, బ్లడ్ బ్యాంక్, మెకనైజ్డ్ లాండ్రీ, సెంట్రలైజ్డ్ కిచెన్ మరియు ఫార్మసీ విభాగాలను తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు మరియు వైద్య సేవల నిర్వహణ వ్యవస్థలను స్వయంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

**అధికారులకు కీలక ఆదేశాలు**

ప్రారంభోత్సవానికి ముందు పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఆర్అండ్‌బీ (R&B) మరియు ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నీటి సరఫరా, విద్యుత్, పారిశుధ్యం, భద్రత మరియు అగ్నిమాపక వ్యవస్థలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని స్పష్టం చేశారు. అలాగే, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా: ఓపీ కౌంటర్లు, హెల్ప్ డెస్కులు మరియు ఫార్మసీ సేవలను బలోపేతం చేయాలని సూచించారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డిజిటల్ ఎక్స్‌రే వంటి ఆధునిక యంత్రాలు రోగులకు నిరంతరం అందుబాటులో ఉండేలా డాక్టర్లు, టెక్నీషియన్లు మరియు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

**పేదలకు కార్పొరేట్ వైద్యం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు, పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ ఆసుపత్రిని తీర్చిదిద్దుతున్నామని మంత్రి తెలిపారు. టిమ్స్ ఆసుపత్రి రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య సంస్థగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రోగులతో పాటు వారి సహాయకుల కోసం ధర్మశాల, క్యాంటీన్లు, పార్కింగ్ మరియు వసతి గృహాలు వంటి సదుపాయాలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్. చొంగ్తు, వైద్య విద్య డైరెక్టర్ నరేంద్ర కుమార్, నిమ్స్ (NIMS) డైరెక్టర్ బీరప్ప, ఆర్అండ్‌బీ మరియు ఆరోగ్య శాఖ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక.. రామాపురంలో గ్రామ సభ



చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం '99 రోజుల ప్రజాపాలన - ప్రగ తి ప్రణాళిక' కార్యక్రమం అత్యంత ఉత్సా హంగా జరిగింది. గుజ్జుల నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.ఐ శ్వేత మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో ఎలాంటి చిన్న సమస్య ఉన్నా, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని గ్రామస్తులకు భరోసానిచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాబోయే ఓటరు జాబితా సవరణ కార్యక్రమం గురించి ఆర్.ఐ శ్వేత ముఖ్యమైన విషయాలను వివరించారు. ఈనెల 25 నుండి జూన్ 24వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేపడుతున్నట్లు తెలిపారు.

ఓటరు నమోదు: 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలిసవరణలు: జాబితాలో పేర్లు లేకున్నా, మార్పులు చేర్పులు ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చు. సహకారం: ప్రజలు తమ వివరాలను బి.ఎల్.ఓ (దీూ)లకు సకాలంలో అందజేసి, ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేయాలని ఆమె కోరారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రణాళికాబద్ధంగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.




# ఎనుబాములలో 'ఖేత్ బచావో అభియాన్'

**ఆత్మకూరు మండలం ఎనుబాముల గ్రామంలో నేల రక్షణపై అవగాహన కార్యక్రమం**

ఆత్మకూరు మండలంలోని ఎనుబాముల గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) గడ్డిపల్లి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్' (నేలలను రక్షించుకుందాం) కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా "నేల ఆరోగ్యం -- రైతులు, సుసంపన్న భారతదేశం" అనే అంశంపై కేవీకే శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ రైతులకు వివరంగా అవగాహన కల్పించారు.సి.హెచ్. నరేష్ మాట్లాడుతూ, రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. భూమికి అవసరమైన పోషకాలు, ఎరువులను మాత్రమే వాడాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ మరియు సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. "అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం క్షీణిస్తోంది. దీని ప్రభావం పంటల దిగుబడులపై పడుతుంది" అని ఆయన వివరించారు. మట్టి నమూనాలు సేకరించే విధానంపై కూడా రైతులకు శిక్షణ ఇచ్చారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు భూసారం మెరుగుపడి, వాతావరణ మార్పులను తట్టుకునే ఆధునిక పద్ధతులు అనుసరించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి శ్రీమతి దివ్యా మాట్లాడుతూ, ఈ వానాకాలంలో రైతులు తమ వద్ద ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని మాత్రమే వరి సాగు చేయాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆరుతడి పంటలు సాగు చేయాలని రైతులకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, మండల ఆర్ఐ, గ్రామ పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు మరియు అనేక

# ఘనంగా కంఠ మహేశ్వర స్వామి కళ్యాణం

చిలుకూరు మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవాల్లో భాగంగా సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు సిరికొండ పృథ్వి గారి నేతృత్వంలో వైదిక విధానంలో, శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. వేదఘోషాలు, మంగళవాయిద్యాలు, భజనలతో దేవాలయం భక్తి మయంగా మారింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవుని కళ్యాణాన్ని కనులారా దర్శించుకున్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు లిలిబెల్లంకొండ నాగయ్యలిలి, లిలికొండ కోటయ్యలిలి, లిలికొండ వెంకయ్యలిలి తదితరులు పాల్గొని సేవలందించారు. గౌడ కుటుంబ సభ్యులంతా ఒక్కటై భక్తి పారవశ్యంతో కళ్యాణ వైభవాన్ని చూసి అనందించారు. కళ్యాణోత్సవం ముగిసిన తర్వాత దేవాలయ ఆధ్వర్యంలో విశాల స్థాయిలో లిలిఅన్నదానంలిలి కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు, గ్రామస్తులు స్వామి ప్రసాదంగా అన్నం సేవించి ఆశీర్వదించుకున్నారు. ఈ కళ్యాణోత్సవం గౌడ సమాజం యొక్క ఆధ్యాత్మిక సంప్రదాయాలను మరింత బలపరిచినట్లు భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.



# నీట్ ప్రశ్నాపత్రాల రవాణాకు వైమానిక దళం సేవలు

### పరీక్ష భద్రతపై తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**హైదరాబాద్, జూన్ 6**

జూన్ 21న నిర్వహించనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (NEET)కు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 73 వేల మంది విద్యార్థులు హాజరుకానున్న నేపథ్యంలో పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై చర్చించారు. నీట్ పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు. ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు పరీక్ష ఏర్పాట్ల వివరాలను వెల్లడిస్తూ, రాష్ట్రంలోని 24 పట్టణాల్లో ఏర్పాటు చేసిన 208 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 72,956 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పరీక్ష భద్రతను మరింత బలోపేతం చేస్తూ ప్రశ్నాపత్రాల రవాణా కోసం తొలిసారిగా భారత వైమానిక దళం (ఎయిర్ ఫోర్స్) సేవలను జాతీయ పరీక్షల సంస్థ (టీూా) వినియోగిస్తున్నట్లు వెల్లడించారు.అదనపు డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, పోలీసు శాఖ మరియు జిల్లా యంత్రాంగం మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని, నిరంతర నిఘా కొనసాగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షకు సంబంధించిన తప్పుడు ప్రచారం, వదంతులను అరికట్టేందుకు సామాజిక మాధ్యమాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ మాట్లాడుతూ, ఈ ఏడాది నీట్ పరీక్ష కోసం మరింత కఠినమైన భద్రతా ప్రోటోకాల్స్ అమలు చేస్తున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లకు ప్రధాన కార్యదర్శి సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు అంశాన్ని సమీక్షించిన ప్రధాన కార్యదర్శి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. వర్షాల సూచనలు ఉన్న నేపథ్యంలో ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు. త్వరలో ముఖ్యమంత్రి చేపట్టనున్న జిల్లాల పర్యటనల సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కూడా అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీజీపీ సీవీ ఆనంద్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానా కిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్నన్, ఎస్ఈఆర్పీ సీఈఓ దివ్య, సమాచార ప్రజాసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

### నీట్ ప్రశ్నాపత్రం లీక్, ధరల పెరుగుదలపై

# కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

**హైదరాబాద్, జూన్ 6**

నీట్ ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలు, పెరుగుతున్న ఇంధన ధరలు, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో లోపాలు, రూపాయి విలువ పతనం వంటి అంశాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. బషీర్‌బాగ్ కూడలి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ట్యాంక్‌బండ్ వద్దనున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, విద్యార్థులు మరియు సామాన్య ప్రజలను ప్రభావితం చేస్తున్న సమస్యలపై బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, మంత్రి, రాజ్యసభ సభ్యుడు, ఏఐసీసీ కార్యదర్శి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్, నీట్ ప్రశ్నాపత్రం లీక్ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకల వల్ల లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని, వారి కష్టపడి చేసిన సన్నద్ధత వృథా అయిందని అన్నారు.

# లంచం తీసుకుంటూ వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ పట్టివేత


**నల్గొండ, జూన్ 6**

నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ షేక్ మహ్మూద్‌ను లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారిక విధుల్లో అనుకూల నివేదిక ఇవ్వడానికి ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరించిన సమయంలో ఏసీబీ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జామే మస్జిద్ అబుబకర్ సిద్ధిక్ రహ్మతుల్లా అలైకి సంబంధించిన వక్ఫ్ బోర్డు ఆస్తి నమోదుపై ఫిర్యాదుదారుడు సమర్పించిన వినతికి అనుకూలంగా నివేదిక పంపేందు కు ఇన్‌స్పెక్టర్ లంచం కోరినట్లు వెల్ల డించింది.ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు ముందస్తు ప్రణాళికతో వల పన్నిన ఏసీబీ నల్గొండ రేంజ్ అధికారులు, లంచం స్వీకరిస్తున్న సమయంలో షేక్ మహ్మూద్ ను పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.10 వేల లంచం నగదును స్వాధీనం చేసుకున్నారు.

# స్టేషన్ ఘనపూర్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం

### మాధం రజిని కుమార్ యాదవ్ సమక్షంలో భారీ చేరికలు

### భువనగిరి సమరభేరి సభకు జనగామ జిల్లా నుంచి భారీగా తరలిరావాలి - కట్ల సాధనందం



**జనగామ, జూన్ 6:**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సాధనందం ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ విస్తరణ, భువనగిరి సభ ఏర్పాట్లు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, రాబోయే రాజకీయ కార్యాచరణపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఘనపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, యువకులు, సామాజిక కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రత్యేకంగా ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామానికి చెందిన నీలం లింగం వెంకటేశ్వర్లు నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. పార్టీ బలోపేతం కోసం వారి సేవలను గుర్తించి వారికి మండల స్థాయి కీలక బాధ్యతలను కూడా పార్టీ నాయకత్వం అప్పగించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్ల సాధనందం మాట్లాడుతూ జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ సమరభేరి బహిరంగ సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా నుండి వేలాది మంది కార్యకర్తలు, బీసీ యువత, మహిళలు, రైతులు, కార్మికులు సభకు హాజరయ్యేలా ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిశితంగా గమనిస్తోందని అన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలపై జరుగుతున్న వివక్ష, సామాజిక అవమానాలు, రాజకీయ అణచివేతకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి బీసీలకు రాజకీయ అధికారం ఇవ్వని సంప్రదాయ రాజకీయ పార్టీలను ప్రజలు ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో సామాజిక న్యాయం, రాజకీయ సమానత్వం, బీసీ రాజ్యాధికారం కోసం పోరాడే శక్తులను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నూతన నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వివిధ రాజకీయ పార్టీలలో పనిచేసినా తమ వర్గాలకు సరైన ప్రాధాన్యత దక్కలేదని, కానీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల రాజకీయ సాధికారత కోసం నిజాయితీగా పనిచేస్తోందనే నమ్మకంతో పార్టీలో చేరుతున్నామని తెలిపారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎదుగుతోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కడారి శ్రీనివాస్, పోలు రాజు, జిల్లా నాయకులు దిలీప్ మైనారిటీ సెల్ అధ్యక్షులు బబ్లు, రాజ సెల్ జిల్లా అధ్యక్షులు పానుగాంటి నర్సింగరావు, బోడ రమేష్, అంజాద్ పాషా, జలీల్ పాషా, నీలం సమ్మయ్య,యాట చంద్రమౌళి, వీణ అస్లాం పాషా,తదితరులు పాల్గొని పార్టీ బలోపేతం, భువనగిరి సభ విజయవంతం, గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు. భువనగిరి సమరభేరి సభ విజయవంతం కోసం జనగామ జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

# ప్రకృతి స్ఫూర్తితో హరిత జీవనశైలిని అలవర్చుకుందాం

### లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి




**కరీంనగర్ జూన్ 7**

ప్రకృతి నుంచి స్ఫూర్తిని పొందుతూ, సానుకూల వాతావరణం కోసం, ఉజ్వల ఆరోగ్యకర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ హరిత ఆలోచనలతో తమ జీవనశైలిని మార్చుకోవాలి ప్రముఖ రచయిత, కాల మిస్ట్, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జ్యోతినగర్-కరీంనగర్ పార్కులో కెడిఆర్ పార్కు వాకర్స్ అసోసియేషన్, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన వనమహోత్సవ కార్య క్రమంలో మొక్కలు నాటి మాట్లాడుతూ మనం అడగకనే మనకు గాలి, నీరు, నేలను అణదిస్తున్న ప్రకృతి సమతుల్యతకు విఘాతం కలిగిస్తే రాబోయే రోజుల్లో గడ్డు పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. భూమాతపై హరిత తివాచీలు పరచడం, అడవుల నరికి వేతను నిషేధించడం, హరిత ఆలోచనలను ప్రచారం చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం, సంప్రదాయేతర ఇంధనాలను వినియోగించుకోవడం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి శుద్ధి చేయటం లాంటి పలు చర్యలు తీసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. పార్కులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్ఏ ఆరెపల్లి మోహన్, సిరిసిల్లా డిటిఓ డి. శ్రీనివాస్‌లు ముఖ్య అతిథిలుగా హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెజిఆర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. యశ్వంత్ రెడ్డి, కార్యదర్శి జయానంద్, శాతవాహన లయన్స్ క్లబ్ అధ్యక్షులు డి. తిరుపతి రెడ్డి, ప్రముఖ పిల్లల వైద్యులు డా: శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా: వి. శ్రీనివాస్, రమణా రావు, రామారావు, అడ్వకేట్ విక్రం రెడ్డి తదితరులు మొక్కలు నాటి నీరు పోశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకల్లో లయన్ ఎన్. వేణు గోపాల్‌తో పాటు బాలికలు, మహిళలు మొక్కలు నాటి ప్రధాన ఆకర్షణగా నిలిచారు.

# అనుమతుల పేరుతో అడ్డంకులు

### పేదలను వేధిస్తున్న పురపాలక సిబ్బంది

### సూర్యాపేటలో సామాన్యులకు ఇల్లు కట్టుకునే స్వేచ్ఛ లేదా..?

### రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితురాలి ఆవేదన

### అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇంటి నిర్మాణానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపణ

### నిజానిజాలు తేల్చి న్యాయం చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి



**సూర్యాపేట, జూన్ 6**

సూర్యాపేటలో సామాన్యులకు సొంత ఇంటి నిర్మాణం కూడా కష్టతరంగా మారిందని, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 19వ వార్డుకు చెందిన దొంతగాని వసంత వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తాము నిర్మిస్తున్న నూతన గృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 1980 సంవత్సరం నుంచి యానాల మల్లారెడ్డి, అమృతారెడ్డి, సురకంటి విజయమ్మలు 800 గజాల స్థలానికి హక్కుదారులుగా ఉన్నారని తెలిపారు. అనంతరం సురకంటి విజయమ్మ కుమారుడు భీమార్జున్ రెడ్డి నుంచి 2020లో దారోజు జానకిరాములు 400 గజాల స్థలాన్ని కొనుగోలు చేశారని, ఆ స్థలంలో నుంచి తాము 160 గజాలను కొనుగోలు చేసినట్లు వివరించారు. స్థలానికి సంబంధించిన అన్ని చట్టబద్ధ పత్రాలు తమ వద్ద ఉన్నాయని, మున్సిపాలిటీకి పన్నులు కూడా క్రమం తప్పకుండా చెల్లిస్తున్నామని తెలిపారు. అయితే ఇంటి నిర్మాణానికి అనుమతి కోరిన సమయంలో ఆ స్థలానికి సంబంధించి కోర్టులో కేసు ఉందంటూ అధికారులు అనుమతి నిరాకరించారని చెప్పారు. తమకు స్థలాన్ని విక్రయించిన వారు న్యాయపరంగా పోరాడి 2025లో ఆ కేసును కొట్టివేయించుకున్న తర్వాత మున్సిపల్ అనుమతులు పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం కొందరు వ్యక్తులు స్థలంపై కోర్టు వివాదం ఉందంటూ రాజకీయ ఒత్తిళ్ల ద్వారా అధికారులను ప్రభావితం చేస్తున్నారని, దాని ఫలితంగా తాము ఇంటి నిర్మాణాన్ని కొనసాగించకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అసలు ఈ స్థలంపై కేసు వేసిన వారు ఎవరనే విషయం కూడా తమకు తెలియదని, వారు ఎందుకు ఇలా చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. నిరుపేదలైన తాము పైసా పైసా కూడబెట్టి స్థలాన్ని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకుంటుంటే అడ్డంకులు సృష్టించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వద్ద ఉన్న పత్రాలన్నీ చట్టబద్ధమైనవేనని, ఎవరి వద్దైనా భిన్నమైన డాక్యుమెంట్లు ఉంటే న్యాయపరమైన పోరాటానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్థలానికి సంబంధించి కేసు వేసిన వ్యక్తులు కోర్టుకు కూడా హాజరు కాలేదని, ఈ వ్యవహారం వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా వాస్తవాలను పరిశీలించి, నిరుపేద కుటుంబమైన తమకు న్యాయం చేయాలని వసంత వెంకన్న విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సురకంటి భీమార్జున్ రెడ్డి, దారోజు భాగ్యరాజ్, సురకంటి విజయమ్మ, దొంతగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసుల కుటుంబ సామరస్య కార్యక్రమం విజయవంతం

### కౌన్సెలింగ్ ద్వారా 6,700 జంటల పునఃకలయిక

**హైదరాబాద్, జూన్ 6**

మహిళల భద్రత, కుటుంబ సంక్షేమానికి తెలంగాణ పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు మరో కీలక మైలురాయి చేరింది. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "మీ సురక్ష -- కలిసి ఉంటే కలదు సుఖం" పేరిట కుటుంబ సామరస్యం, వివాద పరిష్కారంపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలింగ్ ద్వారా తిరిగి ఒక్కటైన 150కు పైగా దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధి, సాధికారత కేంద్రం (సీడీఈడబ్ల్యూ) ఆధ్వర్యంలోని కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాల విజయాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ మాట్లాడుతూ, కౌన్సెలింగ్ మరియు సహాయక సేవల ద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6,700 జంటలను తిరిగి కలపగలిగామని తెలిపారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, మహిళా పోలీస్ స్టేషన్లు, సీడీఈడబ్ల్యూ కేంద్రాలు వంటి కార్యక్రమాలు కుటుంబ బంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళల భద్రత విభాగం డీజీపీ కుటుంబ సంబంధాల్లో పరస్పర గౌరవం, అవగాహన ఎంతో ముఖ్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ అకాడమీ అధిపతి మాట్లాడుతూ, కుటుంబ వివాదాల పరిష్కారంలో కౌన్సెలింగ్, మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కుటుంబ కోర్టుల చట్టం ప్రకారం కౌన్సెలింగ్ కుటుంబ వివాద పరిష్కారంలో అంతర్భాగమని, కుటుంబ వ్యవహారాల్లో గోప్యతను కాపాడటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కమిషనరేట్ పరిధిలోని ఎనిమిది కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాలు ఇప్పటివరకు 9,700కు పైగా కేసులను పరిష్కరించాయని తెలిపారు. 32 వేలకుపైగా కౌన్సెలింగ్ సమావేశాలు నిర్వహించి, 90 శాతానికి పైగా సంతృప్తి స్థాయిని సాధించాయని వెల్లడించారు. కౌన్సెలింగ్ ద్వారా తిరిగి కలిసిన దంపతులు తమ అనుభవాలను పంచుకుంటూ, అపార్థాలను తొలగించి కుటుంబాలను పునర్నిర్మించడంలో సహకరించిన కౌన్సిలర్లు, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సంక్షేమం, వివాద పరిష్కారంలో విశేష సేవలు అందించిన పునఃకలిసిన దంపతులు, కౌన్సెలర్లు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో

## సిట్ ముందు భువనగిరి ఎంపీ హాజరు

**కొత్త ఆరోపణలు**

**హైదరాబాద్, జూన్ 6**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట హాజరై తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన కిరణ్ కుమార్ రెడ్డి, తాను బాధితుడిగా సిట్ ముందు హాజరైనట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల వరకు, జూలై 30 నుంచి తన ఫోన్‌పై నిఘా కొనసాగినట్లు దర్యాప్తులో తేలిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వ్యూహ రచనలో కీలక పాత్ర పోషించిన తన కమ్యూనికేషన్లను తెలుసుకునేందుకే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులకే కాకుండా అప్పటి అధికార పార్టీకి చెందిన కొందరు నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆయన ఆరోపించారు. మాజీ మంత్రి టి. హరీష్ రావు సహా పలువురు నాయకుల ఫోన్లు నిఘాలో ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు విస్తృత స్థాయిలో ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతి ఇచ్చారని ఆరోపించారు. తన ఐఫోన్‌కు గతంలో నిఘా ఉండొచ్చంటూ హెచ్చరిక సందేశం వచ్చినప్పటికీ, అప్పట్లో దానిని పెద్దగా పట్టించుకోలేదని కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి బాధ్యులైన వారంతా చివరికి చట్టపరమైన చర్యలను ఎదుర్కొని శిక్ష పొందుతారనే నమ్మకం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు.

## అంబర్‌పేట్‌లో చైన్ స్నాచర్‌గా మారిన డెలివరీ బాయ్ అరెస్ట్

**దొంగిలించిన బంగారం స్వాధీనం**

**హైదరాబాద్, జూన్ 6**

అంబర్‌పేట్ పోలీసులు మరియు సికింద్రాబాద్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా వేగంగా స్పందించి, ఒక చైన్ స్నాచింగ్ నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి నుండి 20 గ్రాముల కరిగించిన బంగారాన్ని, నేరానికి ఉపయోగించిన స్కూటరును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ముత్యపోయిన చందు ఆదిత్య (31)గా గుర్తించారు. ఇతను ఫుడ్ మరియు గ్రోసరీ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లలో డెలివరీ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాడు. అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన చైన్ స్నాచింగ్ కేసులో భాగంగా, శివం రోడ్డు వద్ద ఇతనిని పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 2న అంబర్‌పేట్, డిడి కాలనీలోని ఒక అపార్ట్‌మెంట్ పార్కింగ్ ఏరియాలో రత్నమాల నూరి అనే మహిళ మెడలో నుండి చందు బంగారు గొలుసును దొంగిలించినట్లు పోలీసులు తెలిపారు. హెల్మెట్ మరియు మాస్క్ ధరించి, వెనుక నుండి వచ్చి ఆమెపై దాడి చేసి, గొలుసును లాక్కొని పరారైనట్లు పేర్కొన్నారు. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. అతని వద్ద నుండి కరిగించిన 20 గ్రాముల బంగారాన్ని, నేరానికి ఉపయోగించిన సుజుకి యాక్సెస్ స్కూటరును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన మరొక చోరీ కేసుతో పాటు, 2016లో జరిగిన మరో పాత చోరీ కేసులో కూడా ఇతని ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సాంకేతిక విశ్లేషణ, నిఘా సమాచారం మరియు క్షేత్రస్థాయి విచారణల ఆధారంగా టాస్క్ ఫోర్స్ మరియు అంబర్‌పేట్ క్రైమ్ టీమ్ ఈ నిందితుడిని పట్టుకున్నాయి. ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధులు నిర్మానుష్య ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. హైదరాబాద్ సిటీ, సికింద్రాబాద్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రక్షిత మూర్తి, అదనపు డిసిపి జె. నరసయ్య పర్యవేక్షణలో, ఓయూ సిటీ డివిజన్ ఏసీపీ జి. జగన్, అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.కిరణ్ కుమార్, జె.రాజశేఖర్, సికింద్రాబాద్ జోన్ బృందం మరియు అంబర్‌పేట్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ హఫీజుద్దీన్, క్రైమ్ టీమ్ సభ్యుల నేతృత్వంలో ఈ అరెస్టు జరిగింది.

## ఘోర రోడ్డు ప్రమాదం - ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

**కోదాడ, జూన్ 6:**

జాతీయ రహదారిపై కోదాడ మండలం దొరకుంట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వెనుక నుండి వేగంగా వచ్చిన స్కార్పియో కారు ఆటోను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరు రామ్ కోటేశ్వరరావు (35సం.) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులంతా ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేట మండలం ముత్యాల గ్రామానికి చెందినవారని గుర్తించారు. కూసుమంచి గ్రామంలో పెళ్లి సంబంధాలు చూసుకుని తిరుగు ప్రయాణంలో ఉన్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణాలు ఏమిటనేది తెలుసుకోవడానికి పోలీసులు స్కార్పియో డ్రైవర్‌ను గుర్తించి విచారిస్తున్నారు.






## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో ప్రభుత్వ నిర్లక్ష్యం

**సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆగ్రహం**

**చిలుకూరు, జూన్ 6**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల విషయంలో అనుసరిస్తున్న తీరు సరికాదని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శించారు. శనివారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులను, తల్లిదండ్రులను, కళాశాల యాజమాన్యాలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం వేల కోట్లు ఖర్చు చేస్తూనే, విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఫీజు నిధులను విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని వారు మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు నిధులు వెంటనే విడుదల చేయకపోతే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**విద్యార్థుల చదువుకు ముప్పు: పిల్లుట్ల కనకయ్య**

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య మాట్లాడుతూ, ఫీజుల విషయంలో హైకోర్టు చేసిన వ్యాఖ్యలు పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువుపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉపముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసి, సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కటికోల నాగేశ్వరరావు, కొండా రాములు, పేరూరి నాగయ్య, సిద్దుల శ్రీనివాస్, వెంకటయ్య, పరికె భరత్, బత్తుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడిగా మారమోని పాండు రంగ

**చిలుకూరు, జూన్ 6**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడిగా వనపర్తి జిల్లాకు చెందిన మారమోని పాండు రంగ గారిని పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు నియమించారు.ఈ సందర్భంగా నేడు పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా పాండు రంగ గారికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండు రంగ గారు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ అధినేత మల్లన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి జరుగుతున్న అన్యాయాలు మరియు మోసాలపై గళమెత్తుతూ, రైతుల హక్కుల కోసం కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రైతు విభాగాన్ని మరింత పటిష్టం చేసి, ప్రతి రైతుకు పార్టీ అండగా నిలిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్,రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్ల.



## విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించిన వేడుక

**సూర్యాపేట జూన్ 6:**

స్థానిక జెడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాల ఆవరణలో బాలభవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు, వారు రూపొందించిన కళా రూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, నటరాజ స్వామి, సరస్వతీ దేవి చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభిం చారు. శిక్షణా కాలంలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శిస్తూ పేరిణి శివతాండవం, లంబాడా గిరిజన నృత్యం, కోలాటం, జానపద మరియు వెస్ట్రన్ డ్యాన్సులతో వేదికను హోరెత్తించారు. అలాగే, విద్యార్థులు ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ మరియు డ్రాయింగ్ స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముగింపు కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అతిథులు సర్టిఫికెట్లను అందజేశారు. పర్యావర ణ పరిరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ అంశాలపై డ్రాయింగ్, వ్యర్థాల నుంచి ఉపయోగకరమైన వస్తువుల తయారీ (రీయూజ్ మెటీరియల్) విభాగాల్లో ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకు గ్రీన్ క్లబ్ ఫౌండేషన్ తరపున మెమెం టోలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, బాలభవన్ అభివృద్ధి కమిటీ సభ్యులు హమీద్ ఖాన్, గ్రీన్ క్లబ్ ఫౌండర్ ముప్పారపు నరేందర్, బాలభవన్ సిబ్బంది, యోగా ట్రైనర్ భీష్మ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## రామ్ పోతినేని కొత్త చిత్రం రాపో 23లోకి

# తిరు ఎంట్రీ

టాలీవుడ్ హీరో రామ్ పోతినేని కొత్త ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. హీరోగానే కాకుండా తొలిసారి కథ, స్క్రీన్‌ప్లే రాస్తూ దర్శకత్వ బాధ్యతలు కూడా స్వయంగా తీసుకుంటున్న ఆయన ప్రతిష్టాత్మక చిత్రం 'రాపో 23' ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌లోకి జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ తిరు అధికారికంగా చేరారు. 'క్రిష్ 3', 'జనతా గ్యారేజ్', 'గేమ్ ఛేంజర్' వంటి భారీ చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన తిరు, ఈ కొత్త సినిమాకు కూడా తన ప్రత్యేకమైన కెమెరా శైలితో విజువల్ హైలైట్ ఇవ్వనున్నారు. 'రాపో 23'ను నియో-నోయిర్ క్రైమ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. రామ్ పోతినేని మార్క్ యాక్షన్, భావోద్వేగాలు కలిపిన కథను తిరు కెమెరా పనితనం మరింత ఉన్నత స్థాయికి తీసుకెళుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఈ సినిమాను రామ్ పోతినేని సోదరుడు కృష్ణ పోతినేని 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించడం, అదే సమయంలో క్రియేటివ్ బాధ్యతలు కూడా చూసుకోవడం రామ్‌కు ఇది మొదటి అనుభవం కావడం విశేషం. తిరు వంటి టాప్ టెక్నీషియన్ చేరడంతో 'రాపో 23'పై అంచనాలు మరింత పెరిగాయి.




## డాన్ 3 వివాదం ముగిసింది

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'డాన్ 3' సినిమా చుట్టూ నెలకొన్న వివాదం ఎట్టకేలకు సర్దుమణిగింది. రణవీర్ సింగ్‌పై జారీ చేసిన నాన్-కోఆపరేషన్ ఆదేశాలను ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయీస్ ఉపసంహరించుకుంది. ఈ నేపథ్యంలో రణవీర్ సింగ్ తండ్రి జగ్‌జిత్ సింగ్ భవ్నానీ, సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, సీనియర్ నటి పూనమ్ థిల్లాన్‌కు ఫోన్ చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివాద సమయంలో సినీ పరిశ్రమ తమకు అండగా నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పూనమ్ థిల్లాన్ మాట్లాడుతూ, రణవీర్‌పై విధించిన ఆంక్షలు తొలగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఒక నటుడిగా తనకు నచ్చిన సినిమాను ఎంచుకునే హక్కు ప్రతి కళాకారుడికీ ఉంటుందని ఆమె అన్నారు. నిర్మాతలు, నటుల మధ్య ఉన్న సమస్యలను వారు పరస్పరం పరిష్కరించుకోవడం సరైన మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు. రణవీర్ తండ్రితో జరిగిన సంభాషణను వివరిస్తూ, ఈ వివాదం ఇప్పటికే పరిష్కార దశకు చేరుకుందని, అందుకే సినీ సంఘాన్ని మరింత ఇబ్బంది పెట్టకూడదని కుటుంబం భావించినట్లు పూనమ్ థిల్లాన్ తెలిపారు. 'డాన్ 3' ప్రాజెక్ట్ విషయంలో ప్రారంభమైన ఈ వివాదం ఇప్పుడు పూర్తిగా ముగిసిందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

## మూడు భారీ చిత్రాలతో

# రష్మిక

దక్షిణాది సినీ పరిశ్రమలో అగ్ర కథానాయికగా కొనసాగుతున్న రష్మిక మందన్నకు గత ఏడాది అత్యంత ప్రత్యేకంగా నిలిచింది. ఒకటి కాదు, రెండు కాదు.. వరుసగా మూడు భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తన స్టార్‌డమ్‌ను మరోసారి నిరూపించుకుంది. విభిన్న కథలు, భిన్నమైన పాత్రలతో అలరించిన రష్మిక, దేశవ్యాప్తంగా సినీ అభిమానుల ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా చారిత్రక, యాక్షన్, క్రైమ్ డ్రామా చిత్రాల్లో నటిస్తూ తన నటనలోని వైవిధ్యాన్ని ప్రదర్శించింది. ఏడాది ఆరంభంలోనే విడుదలైన చారిత్రక నేపథ్య చిత్రం 'ఛావా' రష్మిక కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. ప్రము ఖ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన ఈ చిత్రంలో మరాఠా సామ్రాజ్య వీరుడు ఛత్రపతి సంభాజీ మహారాజ్ జీవిత గాథను ఆవిష్కరించారు. సంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ నటించగా, ఆయన భార్య యేశుబాయి పాత్రలో రష్మిక మందన్న కనిపించింది. రాజసంతో నిండిన ఆ పాత్రలో రష్మిక చూపించిన భావోద్వేగ నటన ప్రేక్షకులను కట్టిపడేసింది. సంభాజీ మహారాజ్ పోరాట పటిమ, మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆయన సాగించిన యుద్ధం, దాంపత్య బంధంలోని అనుబంధం ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ లుగా నిలిచాయి. భారీ వ్యయంతో రూపొందిన ఈ చిత్రం దేశవ్యా ప్తంగా అద్భుత విజయాన్ని సాధించి వసూళ్ల పరంగా కూడా రికార్డులు నమోదు చేసింది. 'ఛావా' విజయానంతరం రష్మిక నటించిన మరో భారీ చిత్రం 'సికందర్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ సరసన నటించిన ఈ చిత్రంపై విడుదలకు ముం దు భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ దర్శకుడు ఏఆర్ మురు గదాస్ తెరకెక్కించిన ఈ యాక్షన్ డ్రామాలో సామాజిక, రాజకీయ అంశాలను ప్రధానంగా చూపించారు. సల్మాన్ ఖాన్‌కు జోడీగా రష్మిక కీలక పాత్రలో నటించింది. అయితే భారీ తారాగణం, ప్రచారం ఉన్నప్పటికీ సినిమా కథనం ప్రేక్షకులను పూర్తిస్థాయిలో ఆకట్టుకోలే కపోయింది. విమర్శకుల నుంచి మిశ్రమ స్పందన రావడంతో పాటు ఆశించిన స్థాయిలో వసూళ్లు కూడా నమోదు కాలేదు. అయి నప్పటికీ రష్మిక నటనకు మాత్రం మంచి ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత విడుదలైన 'కుబేర' చిత్రం రష్మికకు మరో విజయాన్ని అందించింది. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన ఈ క్రైమ్ డ్రామాలో ధనుష్, నాగార్జున, జిమ్ సర్భ్ వంటి ప్రముఖ నటులతో కలిసి రష్మిక నటించింది. ముంబై నగరంలోని మురికి వాడల జీవితం, కార్పొరేట్ ప్రపంచంలోని చీకటి కోణాలు, అక్రమ ఆర్థిక వ్యవహారాలు, మనీ లాండరింగ్ వంటి అంశాల చుట్టూ కథ సాగింది. ఇందులో సమీరా అనే ఉద్యోగిని పాత్రలో రష్మిక కనిపించి మరోసారి తన నటనతో మెప్పించింది. భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న పాత్రలో సహజ నటన కనబరిచి ప్రేక్షకుల ప్రశంసలు అందు కుంది. ఒకే ఏడాదిలో చారిత్రక గాథ, యాక్షన్ డ్రామా, క్రైమ్ థ్రిల్లర్ వంటి మూడు విభిన్న జానర్ల చిత్రాల్లో నటించి విజయాలను అందుకోవడం రష్మిక కెరీర్‌లో అరు దైన ఘట్టంగా నిలిచింది. పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ప్రతి చిత్రంలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న రష్మిక మంద న్న ప్రస్తుతం దక్షిణాది మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న కథానాయికల్లో ఒకరిగా కొనసాగుతోంది. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో ప్రేక్షకులను అలరించేందుకు ఆమె సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.



## 'పెద్ది' వివాదంపై అనసూయ పరోక్ష

# వ్యాఖ్యలు

రామ్ చరణ్, బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో వచ్చిన 'పెద్ది' సినిమా చుట్టూ ఇటీవల నెలకొన్న వివాదంపై నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ పరోక్షంగా స్పందించారు. సినిమా అనేది సమాజానికి ఒక ప్రతిబింబం మాత్రమేనని, సమాజాన్ని పూర్తిగా మార్చా ల్సిన బాధ్యత సినిమాలపైనే వేయడం సరికాద ని ఆమె అన్నారు. సినిమాలో ఏది మంచి, ఏది చెడు అనే విషయాన్ని తెలుసుకునే అవగాహన ప్రేక్షకులకు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డా రు. అదే సమయంలో రచయితలు, దర్శకులు కూడా తమ బాధ్యతను గుర్తుంచుకో వాలని అనసూయ సూచించారు. సమాజంపై సిని మాలకు ప్రభావం ఉంటుందనే విషయాన్ని కూ డా ఎవరూ మర్చిపోకూడదని ఆమె చెప్పారు. ఒకప్పుడు సినిమాల్లో హీరో అంటే మంచి వాడు, విలన్ అంటే చెడ్డవాడు అనే స్పష్టమైన విభజన ఉండేదని, కానీ ఇప్పుడు పాత్రలు మరింత సంక్లిష్టంగా మారాయని ఆమె పేర్కొన్నారు.



## 'పెద్ది'లోజాన్వీ కపూర్‌కు డబ్బింగ్ చెప్పింది ఎవరు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కించిన భారీ చిత్రం లిలి'పెద్ది'లిలి ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా ప్రదర్శితమవుతూ ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. క్రీడా నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే మంచి స్పందనను సొంతం చేసుకుని వసూళ్ల పరంగా దూసుకుపోతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, భావో ద్వేగభరిత సన్నివేశాలు, కథనం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో కథానా యికగా నటించిన జాన్వీ కపూర్ కూడా తన పాత్రతో ప్రేక్షకుల ప్రశంసలు అందు కుంటున్నారు. 'అచ్చియమ్మ' అనే గ్రామీణ యువతి పాత్రలో ఆమె కనిపించగా, పల్లెటూరి అమ్మాయి అమాయకత్వం, భావోద్వేగాలు, ప్రేమను సహజంగా ఆవిష్కరించిన తీరు ంది. ముఖ్యంగా ఆమె తెరపై పలికిన సంభా షణలు ఎంతో సహజంగా ఉండటంతో ఆ పాత్రకు గాత్రం ఎవరు అందించారనే చర్చ సి నీ అభిమానుల్లో మొదలైంది. తాజాగా ఈ విషయంపై స్పష్టత వచ్చింది. 'పెద్ది' చిత్రంలో జాన్వీ కపూర్ పోషించిన అచ్చియమ్మ పాత్రకు ప్రముఖ గాయని, వ్యాఖ్యాత సమీరా భరద్వాజ్ గాత్రదానం చేసినట్లు వెల్లడైంది. ఈ విష యాన్ని స్వయంగా సమీరా సామాజిక మాధ్య మాలద్వారాఅభిమానులతో పంచుకున్నారు.




# వండర్ వైభవ్ వచ్చేశాడు..!

**15 ఏళ్లకే టీమిండియా పిలుపు!**

**క్రికెట్ గాడ్ సచిన్ రికార్డును బద్దలు కొట్టనున్న చిన్నోడు!**

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లతో పాటు ఆసియా గేమ్స్‌కు ఎంపికైన యువ సంచలనం**

**అండర్-19, రంజీల్లో రికార్డుల మోత.. ఐపీఎల్‌లో అరుదైన ఘనత!**

ముంబై, జూన్ 06: అనుకున్నదే జరిగింది. క్రికెట్ ప్రపంచంలో సంచలనాలు సృష్టిస్తున్న వైభవ్ సూర్యవంశీ టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చేశాడు. కేవలం 15 ఏళ్ల ప్రాయంలోనే అసాధారణమైన ప్రతిభతో దూసుకొస్తూ, ఏకంగా సీనియర్ జాతీయ జట్టులో స్థానం సంపాదించుకుని అందరి దృష్టినీ ఆకర్షించాడు. బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఈ యువ సంచలనానికి ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలతో పాటు ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగబోయే ప్రతిష్ఠాత్మక ఆసియా గేమ్స్ టీ20 స్క్వాడ్‌లోనూ చోటు కల్పించి పెద్ద సర్ప్రైజ్ ఇచ్చింది.

**రికార్డుల 'వైభవం'.. అండర్-19లోనే సత్తా చాటి!**

బిహార్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం ఓపెనింగ్ బ్యాటర్, చాలా చిన్న వయసులోనే లీగ్ స్థాయి నుంచి అసాధారణ రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.

రంజీ ట్రోఫీలో సరికొత్త చరిత్ర: కేవలం 12 ఏళ్ల 284 రోజుల వయసులోనే బిహార్ తరఫున రంజీ ట్రోఫీ బరిలోకి దిగి, ఆధునిక క్రికెట్ చరిత్రలో అత్యంత పిన్న వయసులో ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.

ఆస్ట్రేలియాపై మెరుపు శతకం: ఇండియా అండర్-19 జట్టు తరఫున ఆడుతూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుపై కేవలం 58 బంతుల్లోనే శతకం బాది అంతర్జాతీయంగా అందరి దృష్టిని ఆకర్షించాడు. అండర్-19 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే ఇది రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ కావడం విశేషం.

**అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు!**

దేశవాళీ క్రికెట్, జూనియర్ క్రికెట్‌లో వైభవ్ చూపిన అటాకింగ్ బ్యాటింగ్ శైలి ఐపీఎల్ ఫ్రాంచైజీలను సైతం ఆకట్టుకుంది. ఐపీఎల్ మినీ వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఈ యువ ఆటగాడిని రూ. 1.10 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. 2025 ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన వైభవ్.. తొలి సీజన్‌లోనే సత్తా చాటాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపీఎల్ సీజన్-19లో వైభవ్ విశ్వరూపం చూపించాడు. బుమ్రా, కమిన్స్, బౌల్ట్, రబాడ, సిరాజ్ వంటి వరల్డ్ క్లాస్ బౌలర్లను ఉతికి ఆరేసి ఔరా అనిపించుకున్నాడు. టోర్నీలో ఏకంగా 776 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్, అత్యధిక సిక్సర్లు, సూపర్ స్ట్రైకర్, ఎమర్జింగ్ ప్లేయర్ ఇలా పలు అవార్డులను కొల్లగొట్టాడీ సెన్సేషనల్ ప్లేయర్.

**అద్భుత నైపుణ్యం.. భవిష్యత్తు సూపర్ స్టార్!**

వైభవ్ సూర్యవంశీ కేవలం రికార్డుల ఆటగాడు మాత్రమే కాదు, సాంకేతికంగా ఎంతో పరిణతి చెందిన బ్యాటర్. పవర్‌ప్లేను లీడ్ చేస్తూ బంతిని అలవోకగా బౌండరీలకు తరలించడమే కాకుండా, స్పిన్నర్లపై విరుచుకుపడుతూ భారీ షాట్లు ఆడటంలో ఇతడికి ప్రత్యేక నైపుణ్యం ఉంది. ఎడమచేతి వాటం బ్యాటర్ కావడంతో జట్టుకు లెఫ్ట్-రైట్ కాంబినేషన్‌లో అదనపు బలాన్ని ఇస్తాడు. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలో ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి విదేశీ పిచ్‌లపై వైభవ్ తన అటాకింగ్ గేమ్ ప్లాన్‌తో అంతర్జాతీయ వేదికపై ఎలాంటి ముద్ర వేయబోతున్నాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. భవిష్యత్తు టీమిండియా సూపర్ స్టార్‌గా మారే అన్ని అర్హతలూ ఉన్న ఈ 'వండర్ కిడ్' అంతర్జాతీయ ప్రయాణం ఘనంగా సాగాలని ఆశిద్దాం!

*భారత టీ20 క్రికెట్ జట్టులో ఊహించని భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. అంతా అనుకున్నట్లే ఐపీఎల్‌లో దుమ్మురేపిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ జాతీయ జట్టులోకి వచ్చేశాడు. అలాగే టీమ్‌ఇండియా పొట్టి ఫార్మాట్ జట్టుకు సరికొత్త సారథి వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ స్థానంలో శ్రేయస్ అయ్యర్‌కు బీసీసీఐ కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించింది. సెలక్షన్ కమిటీ సుదీర్ఘ భేటీ అనంతరం తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనలతో పాటు రాబోయే ఆసియా గేమ్స్‌కు సంబంధించిన స్క్వాడ్‌లను అధికారికంగా ప్రకటించింది. అయితే, గత కొంతకాలంగా కెప్టెన్‌గా ఉన్న స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్‌ను ఈ స్క్వాడ్‌లలోకి అసలు ఎంపిక చేయకపోవడం గమనార్హం.*




# కెప్టెన్‌గా అయ్యర్..

## వైస్ కెప్టెన్‌గా తిలక్ వర్మ

**ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌లతో పాటు ఆసియా గేమ్స్‌కు జట్ల ప్రకటన**

ముంబై, జూన్ 06: మరోవైపు, తెలుగు క్రికెట్ అభిమానులకు సెలక్టర్లు పెద్ద తీపి కబురు అందించారు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మను భారత టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమిస్తూ సెలక్షన్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్న ప్రిన్స్ యాదవ్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఆడేందుకు తొలిసారి భారత జట్టులో అవకాశం దక్కింది.

**ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌ల పూర్తి షెడ్యూల్**

- ఐర్లాండ్‌తో టీ20 సిరీస్:
- జూన్ 26: తొలి టీ20 మ్యాచ్
- జూన్ 28: రెండో టీ20 మ్యాచ్
- ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్:
- జులై 1: తొలి టీ20 మ్యాచ్
- జులై 4: రెండో టీ20 మ్యాచ్
- జులై 7: మూడో టీ20 మ్యాచ్
- జులై 9: నాలుగో టీ20 మ్యాచ్
- జులై 11: ఐదో టీ20 మ్యాచ్

**ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌లకు భారత జట్టు:**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్‌రెడ్డి, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా,అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్.

**ఆసియా గేమ్స్‌కు ప్రత్యేక జట్టు: బుమ్రా రీఎంట్రీ!**

ఈ ఏడాది సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతిష్ఠాత్మక ఆసియా గేమ్స్ జరగనున్నాయి. ఈ మెగా ఈవెంట్ కోసం బీసీసీఐ బలమైన జట్టును సిద్ధం చేసింది. ఆసియా గేమ్స్ కోసం స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, సీనియర్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు యువ ఆల్‌రౌండర్ ప్రిన్స్ యాదవ్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చారు.

**ఆసియా గేమ్స్ జట్టు**

శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్ రెడ్డి , జస్‌ప్రీత్ బుమ్రా, సంజు శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, శివమ్ దూబె, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ.

# ఆఫ్గన్‌పై భారత్ హవా

**తొలి రోజే సెంచరీలతో కదం తొక్కిన రాహుల్, కెప్టెన్ గిల్!**

**తొలి రోజు ఆట ముగిసేసరికి టీమ్‌ఇండియా 368/3**

**శతకాలతో మెరిసిన కేఎల్ రాహుల్ (100), శుభ్‌మన్ గిల్ (103)**

**హాఫ్ సెంచరీలతో రాణించిన సాయి సుదర్శన్, రిషభ్ పంత్‌లి**




ముల్లాన్‌పూర్, జూన్ 06: అఫ్గానిస్థాన్‌తో జరుగుతో ఏకైక ప్రతిష్ఠాత్మక టెస్టు మ్యాచ్‌లో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్‌ఇండియా తొలి రోజు ఆట ముగిసేసరికి తన మొదటి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 368 పరుగుల భారీ స్కోరు సాధించి తొలి రోజే మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. ప్రస్తుతం క్రీజ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103లి), వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ (50లి) పరుగులతో అజేయంగా నిలిచారు. వీరిద్దరూ అఫ్గాన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నాలుగో వికెట్‌కు ఇప్పటికే 121 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని జోడించి జట్టును పటిష్ఠ స్థితిలో నిలిపారు.

**టెస్టు మూడ్‌లోకి మారిన ఓపెనర్లు.. రాహుల్ క్లాస్ సెంచరీ!**

మొన్నటి వరకూ టీ20 క్రికెట్ మూడ్‌లో ఉన్న భారత ప్లేయర్లు సుదీర్ఘ ఫార్మాట్‌కు తగినట్లుగా ఎలా అలవాటు పడతారని అభిమానుల్లో కాస్త సంశయం నెలకొన్నప్పటికీ, ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ ఆ అనుమానాలను పటాపంచలు చేశారు. వీరిద్దరూ టెస్టు ఫార్మాట్‌కు తగినట్లుగా ఆరంభంలో ఎంతో ఆచితూచి ఆడుతూ పరుగులు రాబట్టారు. అయితే కాస్త దూకుడుగా ఆడే క్రమంలో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (24) తొలి వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు.

ఆ తర్వాత వన్‌డౌన్‌లో వచ్చిన యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్‌ను అద్భుతంగా ముందుకు నడిపించాడు. వీరిద్దరూ కలిసి అఫ్గాన్ బౌలింగ్‌ను దీటుగా ఎదుర్కొంటూ రెండో వికెట్‌కు 139 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సాయి సుదర్శన్ (81) పరుగుల వద్ద సెంచరీకి కాస్త దూరంలో దురదృష్టవశాత్తూ అవుట్ కాగా, ఓపెనర్ కేఎల్ రాహుల్ (165 బంతుల్లో 11 ఫోర్లతో 100) బాధ్యతాయుతమైన క్లాస్ ఇన్నింగ్స్‌తో తన శతకం పూర్తి చేసుకున్న వెంటనే పెవిలియన్ చేరాడు.

**గిల్, పంత్ పరుగుల వరద..**

ఇద్దరు సెట్ అయిన బ్యాటర్లు వెనువెంటనే అవుట్ అయినప్పటికీ.. క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో అలరిస్తూ ఇన్నింగ్స్ బాధ్యతను భుజానికెత్తుకున్నాడు. మరో ఎండ్‌లో అతనికి జత కలిసిన రిషభ్ పంత్ అప్పుడప్పుడు తనదైన శైలిలో హిట్టింగ్ చేయడంతో మైదానంలో పరుగుల వరద పారింది. ఈ క్రమంలోనే గిల్ టెస్ట్ కెరీర్‌లో తన 11వ శతకాన్ని (103లి) పూర్తి చేసుకోగా, రిషభ్ పంత్ సైతం ఆకట్టుకుంటూ తన 19వ అర్ధశతకాన్ని (50లి) ఖాతాలో వేసుకున్నాడు. అఫ్గాన్ బౌలర్లకు మరో వికెట్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ ఈ జోడీ తొలి రోజు ఆటను అత్యంత విజయవంతంగా ముగించింది. అఫ్గానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 2 వికెట్లు పడగొట్టగా, రహ్మాన్ షరిఫికి ఒక వికెట్ దక్కింది. చేతిలో ఇంకా 7 వికెట్లు ఉండటంతో భారత్ భారీ స్కోరుపై కన్నేసింది.



## నార్వే చెస్ టోర్నీ విజేత

# ప్రజ్ఞానంద

**టైటిల్ గెలిచిన తొలి భారతీయుడిగా**

## ప్రజ్ఞానంద రికార్డు!

ఓస్లో, జూన్ 06: నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత యువ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ప్రతిష్ఠాత్మక నార్వే చెస్ టోర్నీ టైటిల్‌ను కైవసం చేసుకున్న మొట్టమొదటి భారతీయ క్రీడాకారుడిగా ఆయన చారిత్రాత్మక ఘనత సాధించారు. 20 ఏళ్ల ఈ యువ గ్రాండ్‌మాస్టర్‌కు ఇది కేవలం రెండో నార్వే చెస్ టోర్నమెంట్ మాత్రమే కావడం, ఈ చిన్న వయసులోనే చదరంగ సామ్రాజ్యాన్ని శాసిస్తున్న హేమాహేమీలను దాటుకుని అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం విశేషం.

**టోర్నీలో ప్రజ్ఞానంద అసాధారణ ప్రదర్శన**

ఈ టోర్నీని ఏకంగా ఏడుసార్లు గెలుచుకుని, ప్రపంచ నంబర్ 1 ఆటగాడిగా తిరుగులేని ఫామ్‌లో ఉన్న నార్వే స్టార్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ప్రజ్ఞానంద ఈ సిరీస్‌లో ఏకంగా రెండుసార్లు ఓడించి సంచలనం సృష్టించారు. టోర్నీ ఆరంభం ప్రజ్ఞానందకు ఆశించిన స్థాయిలో సాగలేదు. తొలి ఆరు రౌండ్లలో మూడింటిలో ఆయన ఓటమిని చవిచూశారు. అయితే, అక్కడి నుంచి అచంచలమైన ఆత్మవిశ్వాసంతో అద్భుతంగా పుంజుకుని.. వరుసగా నాలుగు విజయాలు సాధించి టైటిల్‌ను ముద్దాడారు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948,** Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467